

# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం




సంపుటి: 04 సంచిక: 46 శుక్రవారం అక్టోబర్ 23, 2026 వెల: రూ.4.00

## భారత్-పోలండ్ వ్యూహాత్మక బంధానికి కొత్త ఊపు

- వాణిజ్యాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం
- కృత్రిమ మేధ, రక్షణ రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం
- హరిత సాంకేతికతలు, కీలక ఖనిజాలపై దృష్టి
- ఐరోపా సమాఖ్యతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 మన దునియా:**
భారత్, పోలండ్ దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పోలండ్ ప్రధానమంత్రి డొనాల్డ్ టస్క్ విస్తృత చర్చలు జరిపారు. 2024లో ఏర్పాటైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని విస్తరించాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. కృత్రిమ మేధ, హరిత సాంకేతికతలు, కీలక ఖనిజాలు, రక్షణ రంగాల్లో కొత్త అవకాశాలను అన్వేషించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంపొందించడంపై దృష్టి సారించారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో రెండు దేశాల మధ్య సహకారం ఆర్థికంగా, సాంకేతికంగా కొత్త అవకాశాలను సృష్టించగలదని చర్చల్లో ప్రాధాన్యం ఇచ్చారు.

మిగతా 2లో





# బెల్టు జోరు!

## ఇందల్వాయి మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ

**నిజామాబాద్ జిల్లా మన దునియా:ఇందల్వాయి అక్టోబర్. 22**
ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు.. పట్టించుకోని అధికారులు!
బెల్ షాప్ ఓనర్లతో కుమ్మకు ఆయన ఎక్సైజ్ అధికారులు
ఇందల్వాయి: మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంద్‌లు, నిబంధనలు ఉన్నప్పటికీ మద్యం విక్రయాలు కొనసాగుతుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకులు తమకు నచ్చిన ధరలను నిర్ణయించుకుని మద్యం విక్రయిస్తున్నారని, దీంతో రైతులు, మద్యం కొనుగోలుదారులు అధిక ధరలు చెల్లిస్తూ మోసపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారులు తక్షణమే స్పందించాలి**
మండలంలోని గ్రామాల్లో కొనసాగుతున్న అక్రమ బెల్ట్ షాపులపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, అధిక ధరలకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బెల్ట్ షాపుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, గ్రామీణ ప్రజలు మోసపోకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యంగా సమష్టి కృషి

- అలయ్ బలయ్ వేదికపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపు
- రాజకీయాలకు అతీతంగా సామాజిక సామరస్యం
- యువతను మత్తు పదార్థాల బారి నుంచి కాపాడాలి
- 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత దేశమే లక్ష్యం

**హైదరాబాద్, అక్టోబరు 22మన దునియా:**
సమాజంలో సామరస్యం, సాంస్కృతిక ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో అలయ్ బలయ్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రదర్శన మైదానంలో గురువారం నిర్వహించిన 'దత్తన్న అలయ్ బలయ్' కార్యక్రమానికి ఆయన తన సతీమణి జానకి శుక్లాతో కలిసి హాజరయ్యారు. పంజాబ్ గవర్నర్ గులాబ్‌చంద్ కటారియా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'మత్తు పదార్థాల రహిత భారత్ -- అభివృద్ధి చెందిన భారత్' అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. విభేదాలను పక్కనపెట్టి ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడం ద్వారా సామాజిక సమస్యలను సమష్టిగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

మిగతా 2లో





## కొడంగల్‌లో రేవంత్‌రెడ్డితో ప్రజల ఆత్మీయ కలయిక

- సొంత నివాసంలో దసరా వేడుకలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు
- ముఖ్యమంత్రికి పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రేవంత్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 22 మన దునియా:**
దసరా పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొడంగల్‌లోని తన నివాసంలో నియోజకవర్గ ప్రజలు, స్థానిక నాయకులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు ఆయన నివాసానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పండుగ శుభాకాంక్షలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలతో నేరుగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పండుగ వేళ తమ నాయకుడిని కలుసుకునేందుకు వచ్చిన ప్రజలతో నివాస ప్రాంగణంలో సందడి నెలకొంది.కొడంగల్ నియోజకవర్గానికి చెందిన పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకునే సంప్రదాయంలో భాగంగా ప్రజలు తమ నాయకుడిని కలుసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. వచ్చిన వారందరినీ రేవంత్‌రెడ్డి పలకరిస్తూ వారి పరిస్థితులను తెలుసుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి నివాసం వద్ద పండుగ సందడి కనిపించింది.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం సమావేశంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పండుగ వేళ ప్రజలతో కలుసుకోవడం ద్వారా స్థానిక నాయకులు, నియోజకవర్గ ప్రజలతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక నాయకులు కూడా ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వాములయ్యారు.

మిగతా 2లో

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# అవసరమైతే లెక్కలు సరిచేస్తాం.. కులగణనపై రేవంత్ కీలక వ్యాఖ్యలు!

## ముదిరాజ్లకు సామాజిక న్యాయం దిశగా అడుగులు!..బీసీ-ఏలో చేర్పుపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం..న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్ణయం.. సీఎం రేవంత్రెడ్డి

**హైదరాబాద్ డెస్క్ మన దునియా:**

ట్యాంక్బండ్ పరిసరాల్లో పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాలుముదిరాజ్ సామాజికవర్గాన్ని బీసీ–డీ నుంచి బీసీ–ఏ గ్రూపులోకి మార్చే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రతిపాదనపై మంత్రివర్గ ఉపసంఘం సమగ్రంగా అధ్యయనం చేసి, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి వెల్లడించారు.కులగణనలో సేకరించిన వివరాలను ప్రాతిపదికగా తీసుకుని, సంబంధిత వర్గాలతో చర్చించిన అనంతరం ముదిరాజ్లకు న్యాయం జరిగేలా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. నిరుపేదలు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాలను ట్యాంక్బండ్ పరిసరాల్లో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో గురువారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయనపై రూపొందించిన పాటలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సామాజికవర్గానికి సంబంధించిన రిజర్వేషన్ల అంశంతోపాటు బహుజన సంబంధించిన రిజర్వేషన్ల అంశంతోపాటు బహుజన పోరాటయోధుల చరిత్ర, సామాజిక న్యాయం, సంక్షేమ పథకాల అమలుపై మాట్లాడారు. ముదిరాజ్లను బీసీ–ఏ గ్రూపులో చేర్చే అంశంపై గతంలో సరైన గణాంకాలు లేని కారణంగా న్యాయస్థానాల్లో ప్రతికూలత ఎదురైందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈసారి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన వివరాలను ప్రాతిపదికగా తీసుకుని ముందుకెళ్తామని తెలిపారు. న్యాయనిపుణులు, అధికారులతో మంత్రివర్గ ఉపసంఘం సంప్రదింపులు జరిపిన తర్వాత మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ముదిరాజ్లను బీసీ–ఏలో చేర్చితే గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందనే ఆందోళనలు, అపోహలు ఉన్నాయని పేర్కొంటూ.. సంబంధిత వర్గాలతో చర్చించి వాటిని నివృత్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్కు సూచించారు... పండుగ సాయన్న నిరుపేదలు, బహుజనుల హక్కుల కోసం జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని ముఖ్యమంత్రి కొనియాడారు. .సర్వాయి పాపన్న గౌడ్, జ్యోతీరావు పూలే వంటి మహనీయుల తరహాలోనే పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాలను



ట్యాంక్బండ్ పరిసరాల్లో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బహుజనుల కోసం జీవితాలను అంకితం చేసిన పోరాటయోధుల చరిత్రకు తగిన స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేయకుండా మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, ఎంపీలు అనిల్కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వంతెనపై బస్సు, టిప్పర్ ఢీ.. తప్పిన పెనుప్రమాదం

## బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటన లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండా వద్ద చోటు చేసుకుంది

**కామారెడ్డి జిల్లా: మన దునియా**

వంతెనపై బస్సు, టిప్పర్ ఢీకొన్నాయి. ఈ ఘటన మండలంలోని ఎల్లమ్మ తండా వద్ద కేకేవై రహదారిపై గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. లింగంపేట్ బస్సు ఆక్సిడెంట్ అతివేగమే కారణమా..? లింగంపేట నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న టిప్పర్, కామారెడ్డి నుంచి లింగంపేట వైపు వస్తున్న బస్సు అతివేగంగా వచ్చి ఎల్లమ్మ తండా వద్ద వంతెనపై ఢీకొన్నాయి. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 98 మంది ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు పేర్కొన్నారు.

**భారీగా స్తంభించిన ట్రాఫిక్**

కేకేవై రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ వంతెన ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గురువారం జరిగిన ప్రమాదంతో చాలాసేపటి వరకు ఇరువైపులా రాకపోకలు స్తంభించాయి. ఎస్సై దీపక్ కుమార్ ఘటనాస్థలానికి చేరుకొని ట్రాఫిక్?ను క్లియర్ చేయించడంతో వాహనచోదకులు ఊపిరి పీల్చుకున్నారు.



మొదటిపేజీ తరువాయి

# భారత్-పోలండ్ వ్యూహాత్మక బంధానికి కొత్త ఊపు

భారత్, పోలండ్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి ప్రస్తుత స్థాయి నుంచి రెట్టింపు చేయాలని ఇరువురు ప్రధానమంత్రులు అంగీకరించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు వ్యాపార సంబంధాలను విస్తరించడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంచడం అవసరమని గుర్తించారు. రెండు దేశాల్లోని సంస్థలు పరస్పరం కొత్త మార్కెట్లలోకి ప్రవేశించేందుకు అవకాశాలు కల్పించడం, ఉత్పత్తులు, సేవల మార్పిడిని పెంచడం ద్వారా వాణిజ్యానికి ఊతమివ్వవచ్చని భావిస్తున్నారు. వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యం అమలైతే ఇరు దేశాల ఆర్థిక సంబంధాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ, హరిత సాంకేతికతలు, కీలక ఖనిజాలు, రక్షణ రంగాల్లో సహకారానికి నేతలు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, పరిశోధన, పారిశ్రామిక ఉత్పత్తి, స్వచ్ఛ ఇంధన పరిష్కారాల వంటి రంగాల్లో పరస్పర అనుభవాలను పంచుకోవడం ద్వారా ప్రయోజనాలు పొందవచ్చని చర్చించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు కీలకంగా మారనున్న ఖనిజాల సరఫరా, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు రెండు దేశాల భాగస్వామ్యానికి కొత్త దిశను చూపనున్నాయి. విద్య, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాల విస్తరణ కూడా ఈ భాగస్వామ్యంలో ముఖ్యమైన అంశాలుగా నిలిచాయి.భారత్, ఐరోపా సమాఖ్య మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రాధాన్యాన్ని కూడా ఇరువురు నేతలు ప్రస్తావించారు. ఈ ఒప్పందం అమలులోకి వస్తే వ్యాపార సంస్థలు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు ఏర్పడటంతో పాటు ఆర్థిక సంబంధాలకు మరింత ఊతం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వాణిజ్య అడ్డంకులు తగ్గడం, మార్కెట్లకు మెరుగైన ప్రవేశం లభించడం వంటి అంశాలు వ్యాపార కార్యకలాపాలకు అనుకూలంగా మారే అవకాశం ఉంది. భారత్--పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలతో పాటు భారత్--ఐరోపా సమాఖ్య ఆర్థిక అనుబంధం కూడా బలోపేతమైతే పెట్టుబడులు, పారిశ్రామిక సహకారానికి విస్తృత అవకాశాలు ఏర్పడవచ్చని భావిస్తున్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా మోదీ, డొనాల్డ్ టస్క్ అభిప్రాయాలు పంచుకున్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో నియమాల ఆధారిత వ్యవస్థను పరిరక్షించాల్సిన అవసరాన్ని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలితో సహా ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలని తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థలు మరింత సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్న అంశంపై చర్చించారు. తాజా చర్చలతో భారత్--పోలండ్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు, వాణిజ్య లక్ష్యాలను సాధించేందుకు, అంతర్జాతీయ అంశాల్లో సమన్వయాన్ని పెంచేందుకు ఇరు దేశాలు ముందడుగు వేసినట్లయింది.

మొదటిపేజీ తరువాయి

# గడ్డం పెంచితే సీఎం అవుతారా? కేటీఆర్పై ధర్మపురి అర్వింద్ సెటైర్లు

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో : మన దునియా**

తెలంగాణలో బీజేపీ పార్టీ సైలెంట్ అయిపోయిందన్న ప్రచారంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పార్టీ సైలెంట్ కాలేదని, 2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించేందుకు తెరవెనుక పనులన్నీ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిజామాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

**ధర్మపురి అరవింద్ రహస్య ఒప్పందం..**

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం కాపాడుకుంటున్నాయని అర్వింద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తుకు చర్చలు జరుగుతున్నాయని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డుగా ఉన్నారని పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర అసంతృప్తితో ఉందని, ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బీఆర్ఎస్–కాంగ్రెస్ పొత్తు ద్వారా రేవంత్ రెడ్డిని రాజకీయంగా పక్కన పెట్టాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.

**ధర్మపురి అరవింద్ బీఆర్ఎస్ దోపిడీపై విమర్శలు..**

కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని, అలాంటి బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మళ్లీ ఓటేసే పరిస్థితి లేదని అర్వింద్ స్పష్టం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత సోషల్ మీడియాలో పెయిడ్ ప్రమోషన్లు చేయించుకుంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో తెలంగాణలోని మీడియా ఛానల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ అన్నీ కాషాయమయం కాబోతున్నాయని, ఆ సమయంలో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు.ఇదే సమయంలో




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపై అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతావని ఎవరో చెబితేనే కేటీఆర్ అలా చేస్తున్నారని ఎగతాళి చేశారు. గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సీఎం కావాలని గడ్డం పెంచుకున్నారని, కానీ ఆయన గడ్డం పెరిగింది తప్ప పార్టీ పుంజుకోలేదని గుర్తుచేశారు. కేటీఆర్కు కూడా గడ్డం పెరుగుతుంది తప్ప భవిష్యత్తులో ఆయన ముఖ్యమంత్రి అయ్యే ప్రసక్తే లేదన్నారు.

**ధర్మపురి అరవింద్ ఎవరితోనూ పొత్తు లేదు..**

రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా బీజేపీ సొంత బలంతో అధికారంలోకి రావడం తథ్యమని అర్వింద్ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఎవరూ మాయం చేయనవసరం లేదని, ఆ పార్టీ అంతర్గత కలహాలతో కాలక్రమేణా తానే కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యంగా సమష్టి కృషి

దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చే లక్ష్య సాధనకు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కుటుంబాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలపై, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనాల బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు, యువతకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.యువత దేశ భవిష్యత్తుకు కీలకమైన శక్తి అని, వారి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకునే వాతావరణాన్ని సమాజం కల్పించాలని గవర్నర్ పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం యువత విద్య, ఉపాధి, కుటుంబ జీవితం, సామాజిక సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మాదకద్రవ్యాల అక్రమ సరఫరాను అరికట్టేందుకు సంబంధిత విభాగాలు సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం కూడా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని తెలిపారు.నాంపల్లి ప్రదర్శన మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక సామరస్యం, సాంస్కృతిక ఐక్యత, మాదకద్రవ్యాల నియంత్రణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంపై దృష్టి సారించింది. రాజకీయ భేదాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలు ఒకే లక్ష్యంతో పనిచేయాలని గవర్నర్ ఇచ్చిన పిలుపు కార్యక్రమానికి ప్రధాన సందేశంగా నిలిచింది. 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే కేవలం ప్రభుత్వ చర్యలే కాకుండా కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజాల భాగస్వామ్యం కూడా అవసరం. యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన, ముందస్తు నివారణ, అవసరమైన సహాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తూ ఆరోగ్యకరమైన యువతతో అభివృద్ధి చెందిన దేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

# కొడంగల్లో రేవంత్రెడ్డితో ప్రజల ఆత్మీయ కలయిక

దసరా పండుగ తెలంగాణలో కుటుంబాలు, బంధుమిత్రులు, ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకునే ముఖ్యమైన పండుగగా నిలుస్తుంది. ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా ఈ సందర్భంగా ప్రజలను కలుసుకోవడం, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా సామాజిక అనుబంధాలను బలోపేతం చేసుకునే అవకాశం కలుగుతుంది. కొడంగల్లో ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశం కూడా పండుగ వేళ ప్రజలు, నాయకులు ఒకచోట చేరి శుభాకాంక్షలు పంచుకునే కార్యక్రమంగా సాగింది.పెద్ద సంఖ్యలో ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొనడంతో కొడంగల్లో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు, నాయకులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నాయి. పండుగ సందర్భంగా ప్రజలతో సాగిన ఈ కలయిక నియోజకవర్గంలో ప్రత్యేకంగా నిలిచింది.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



### ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సస్పెన్షన్..

# మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం ఎఫెక్ట్?.

**కమలాపూర్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్.ఎంపై సస్పెన్షన్ వేటు. ?**

**పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై నిర్లక్ష్యం వహించిన ఇన్?ఛార్జి హెచ్?ఎంపై వేటు పడింది.**

**-నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



నిజామాబాద్ జిల్లా ఇన్?ఛార్జి హెచ్?ఎం సస్పెన్షన్.. మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం ఎఫెక్ట్?.. ?పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై నిర్లక్ష్యం వహించిన ఇన్?ఛార్జి హెచ్?ఎంపై వేటు పడింది. డిచ్?పల్లి : నిజామాబాద్ హెచ్‌ఎం సస్పెన్షన్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై నిర్లక్ష్యం వహించిన ఇన్?ఛార్జి హెచ్?ఎంపై వేటు పడింది. డిచ్‌పల్లి మండలం కమలాపూర్ జడ్పీహెచ్?ఎస్? పాఠశాల ఇన్?ఛార్జి హెచ్?ఎం అమర్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.

**నిజామాబాద్ హెచ్‌ఎం సస్పెన్షన్ మిడ్?డే మిల్స్?పై నిర్లక్ష్యం..**

2026 సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు పలు మన దునియా వార్తా పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో కలెక్టర్..ఈ ఉదంతంపై విచారణ జరిపించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలులో అలసత్వం చోటుచేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో ఇన్?ఛార్జి హెచ్‌ఎం అమర్ సింగ్?ను సస్పెన్షన్? చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రయోజనాల అమలులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.




# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

**పండుగ సాయన్న ధైర్యసాహసాలు, సేవలను స్మరించుకున్న అధికారులు, సంఘం నాయకులు**

**మన దునియా,హనుమకొండ:అక్టోబర్ 22**

హనుమకొండ : హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పాల్గొని పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంగు వెంకట్రాజం, ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్‌తో పాటు పలువురు అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండుగ సాయన్న ముదిరాజ్ ధైర్యసాహసాలు, సమాజానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వివిధ సంఘాల ప్రతినిధులు దేవేందర్ ముదిరాజ్, పొన్నం రాజ్, పులి రజనీకాంత్, పొన్నం మొగిలి, బండి సారంగపాణితో పాటు ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కామన్‌పల్లిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**-దద్దరిల్లిన అంబేద్కర్ ప్రాంగణం**

**-సర్పంచ్ పేరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నడూ ఎరుగని రీతిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**-వందలాదిగా తరలివచ్చిన గ్రామ ప్రజలు**

**-పండుగ వాతావరణంలో మార్మోగిన కామన్‌పల్లి**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ;జన్నారం: అక్టోబర్ 22**

తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కామన్‌పల్లి గ్రామంలో ఈసారి ఎన్నడూ ఎరుగని విధంగా,అత్యంత వైభవంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్ ప్రత్యేక చొరవ మరియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయేలా అంబరాన్ని తాకాయి.గ్రామ నూతన వనరులతో,ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లైటింగ్ ఏర్పాట్లు మరియు డీజే సౌండ్స్ హోరుతో కామన్ పల్లిలోని అంబేద్కర్ ప్రాంగణం పూర్తిగా దద్దరిల్లింది. మహిళలు, యువకులు,పెద్దలు అనే తేడా లేకుండా వందలాదిగా గ్రామ ప్రజలు ఈ వేడుకలకు తరలివచ్చి పండుగ శోభను రెట్టింపు చేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా లైటింగ్,డీజే హోరు**

ఈ ఏడాది బతుకమ్మ సంబరాలను గ్రామస్థులకు ఒక అద్భుతమైన అనుభూతిని పంచాలనే ఉద్దేశంతో సర్పంచ్ పేరం శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లను అట్టహాసంగా తీర్చిదిద్దారు.అంబేద్కర్ ప్రాంగణమంతా రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో మిరుమిట్లు గొలిపింది.మరోవైపు ఆధునిక డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో,బతుకమ్మ పాటలకు యువకులు,మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ప్రాంగణాన్ని హోరెత్తించారు.తెలంగాణ సంప్రదాయ పాటల జోరుతో ఊరంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.

**సాంస్కృతిక శోభ - మహిళల కోలాటాలు**

గ్రామ మహిళలు పెద్ద ఎత్తున రంగుల పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ప్రాంగణం మధ్యలో ఉంచి,చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడారు.గౌరమ్మను కొలుస్తూ చేసిన పూజలు,మహిళల కోలాటాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఒక్కచోట చేరి ఈ వేడుకలను జరుపుకోవడం ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

**సర్పంచ్ పేరం శ్రీనివాస్‌కు గ్రామస్థుల అభినందనల వెల్లువ**

గ్రామానికి వన్నె తెచ్చేలా,పండుగను ఇతరులు మెచ్చుకునే స్థాయిలో అద్భుతంగా నిర్వహించిన సర్పంచ్ పేరం శ్రీనివాస్ పై గ్రామ ప్రజలు,యువజన సంఘాలు ప్రశంసల వర్షం కురిపించారు.గ్రామ అభివృద్ధిలో నిత్యం ముందుండే సర్పంచ్ శ్రీనివాస్,సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలోనూ ఇలాంటి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామ ప్రజల సహకారం వల్లే ఈ బతుకమ్మ సంబరాలు





ఇంత ఘనంగా విజయవంతమయ్యాయని,భవిష్యత్తులోనూ గ్రామంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా నిర్వహిస్తామని తెలిపారు.గ్రామ ప్రజల ఆనందంలో పాలుపంచుకోవడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు.చివరకు చిన్నారుల కేరింతలు,బాణాసంచా పేలుళ్ల మధ్య కామన్‌పల్లి గ్రామం బతుకమ్మ సంబరాలతో చిరకాలం గుర్తుండిపోయే అద్భుత రాత్రిని సొంతం చేసుకుంది.

# పోలీస్ శాఖ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరవలేము

**పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి**

**ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు నియామక ఉత్తర్వుల కాపీ అందజేసిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, 2025 సంవత్సరంలో విధి నిర్వహణలో అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ , పోలీస్ కానిస్టేబుల్ (1923)కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తూ జారీ చేసిన నియామక ఉత్తర్వుల కాపీని గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కుటుంబ సభ్యులకు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను ఆదుకునే చర్యల్లో భాగంగా , అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులకు ( ప్రణిత ) కు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. అందులో భాగంగా నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నియామక ఉత్తర్వుల కాపీని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా అమరుడైన ప్రమోద్ కుమార్ చేసిన సేవలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని , వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. దేశం , ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.




# బీ.సీ స్టడీ సర్కిల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**స్టడీ సర్కిల్ లో ఎంతమంది శిక్షణ పొందుతున్నారని ఆరా తీసిన కలెక్టర్**

**బీ.సీ స్టడీ సర్కిల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**బీ.సీ స్టడీ సర్కిల్ ను సందర్శించిన కలెక్టర్**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న బీ.సీ స్టడీ సర్కిల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం సందర్శించారు. ఇది అద్దె భవనంలో కొనసాగుతుండడంతో తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు. స్టడీ సర్కిల్ లో ఎంతమంది శిక్షణ పొందుతున్నారు, వారికి ఎలాంటి శిక్షణ అందిస్తున్నారు, ఎంతమందికి ఇప్పటివరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి, దీని నిర్వహణకు ప్రతీ నెల ఎంత మొత్తం వ్యయం అవుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ కు శాశ్వత ప్రాతిపదికన రూ. 3.65 కోట్లను వెచ్చిస్తూ పక్కా భవనం నిర్మాణం కోసం గంగాస్తాన్ లో 2016 లోనే శంకుస్థాపన చేసినప్పటికీ న్యాయపరమైన సమస్య కారణంగా పనులు చేపట్టలేకపోతున్నారని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి గంగాస్తాన్ లో బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం ఉద్దేశించిన స్థలాన్ని సైతం సందర్శించి పరిశీలించారు. న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డి.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.



మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శుక్రవారం
అక్టోబర్ 23, 2026

# మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యం

## ఉన్నత విద్యతో సామాజిక సేవకు సదానంద్ ముందడుగు

## ఎన్ ఎచ్ ఆర్ పి ఎఫ్ నిజామాబాద్ జిల్లా అదనపు కార్యదర్శిగా నియామకం..

## ప్రజలకు రాజ్యాంగ, మానవ హక్కులపై అవగాహన కల్పించడమే ధ్యేయం

**నిజామాబాద్ జిల్లాఇందల్వాయి, అక్టోబర్ 22, మన దునియా**

సమాజంలో ప్రతి ఒక్కరికీ మానవ హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే సంకల్పంతో దుంపల సదానంద్ సాగుతున్నారాని సామాజిక సేవను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న ఆయన, విద్య ద్వారా సమాజంపై మరింత అవగాహన పెంపొందించుకుంటూ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారాని . ఇటీవల నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎన్ ఎచ్ ఆర్ పి ఎఫ్ ) సంస్థ తరఫున సదానంద్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఈ బాధ్యతల ద్వారా ప్రజలకు మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు, పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు, హక్కులకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు సరైన సమాచారం అందించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

**విద్యతో సామాజిక చైతన్యం**

విద్య మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని సదానంద్ విశ్వసిస్తున్నారు. ఈ ఆలోచనతో గత సంవత్సరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పీజీడీహెచ్ఆర్ కోర్సును ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అలాగే సిపిఎఫ్ఎన్ కోర్సును కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ విద్యా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (మీూఔ) కోర్సును అభ్యసిస్తున్నారు. సామాజిక రంగంపై మరింత లోతైన అవగాహన సంపాదించడంతో పాటు, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారికి ఉపయోగపడే విధంగా సేవలందించాలనే ఉద్దేశంతో ఆయన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్త



# రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా : టీపీసీసీ చీఫ్

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లాలో రెడ్?క్రాస్? సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్?కుమార్? గౌడ్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన రెడ్?క్రాస్? సొసైటీ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు గురువారం ఆర్?అండ్?బీ గెస్ట్?హౌస్?లో ఆయనను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

**రాజకీయాలకు అతీతంగా..**

పీసీసీ చీఫ్? మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా.. ప్రజాసేవే లక్ష్యంగా రెడ్?క్రాస్? సొసైటీ అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. సొసైటీని ఓసారి సందర్శించాలని ప్రతినిధులు కోరగా.. తప్పకుండా రెడ్?క్రాస్? భవనాన్ని సందర్శిస్తానన్నారు. కార్యక్రమంలో రెడ్?క్రాస్ సొసైటీ ఛైర్మన్ పోతన్?కర్? లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్ డాక్టర్ సీను నాయక్, ట్రెజరర్ కెంపుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రంజిత్ సింగ్, జగన్ మోహన్ గౌడ్, సభ్యులు పద్మ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీగా తన్నీరు శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

## పార్టీ అభివృద్ధికి, బీసీల సంక్షేమానికి కృషి చేస్తానని వెల్లడి

**ఇందల్వాయి, అక్టోబర్ 22, మన దునియా**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాస్ ను బీజేపీ ఓబీసీ మోర్చాలో జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా నియక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. తనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయడంతో పాటు, వెనుకబడిన తరగతుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. బీసీలకు ప్రభుత్వ పథకాలు అందేలా అవగాహన కల్పించడం, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తన ప్రాధాన్యతలుగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తన్నీర్ శ్రీనివాస్ వెల్లడించారు.



# సర్కారు బాయ్ చిత్ర బృందం ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగతో భేటీ

**మన దునియా హనుమకొండ:**

ఈరోజు వరంగల్ పట్టణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (వీ౼ా) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీలో సర్కారు బాయి సినిమా దర్శకుడు లారా మరియు సైంటిఫిక్ స్టడీ ఫోరం (౼ాఖీ) వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు లారా మందకృష్ణ మాదిగకి సినిమా కథాంశాన్ని వివరించారు. 1980వ దశకంలో తెలంగాణలో ఉన్న సామాజిక, సాంఘిక వివక్ష నేపథ్యంలో ఈ చిత్ర నిర్మాణం జరుగుతోందని, డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయుల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. కేవలం సామాజిక సందేశంతోనే కాకుండా, ప్రేక్షకులందరికీ నచ్చేలా మంచి కమర్షియల్ అంశాలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. దీనిపై స్పందించిన మందకృష్ణ మాదిగ గారు చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వివక్షకు వ్యతిరేకంగా, సామాజిక చైతన్యాన్ని నింపే ఇలాంటి చిత్రాలు నేటి సమాజానికి అవసరమని, 'సర్కారు బాయి' చిత్రం గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# నాణ్యతతో బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## ప్రయాణికులకు మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## పనుల వేగంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు, అక్టోబర్ 22:**

ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ బస్టాండ్ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లోరింగ్‌తో పాటు ఇతర నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంలో బస్టాండ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులతో బస్టాండ్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. నిర్మాణ పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ పనుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు, విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, బస్టాండ్‌ను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

## ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

**మన దునియా,చిల్పూర్:అక్టోబర్ 22**

చిల్పూర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిజమైన లబ్ధిదారులకే మంజూరు చేయాలని చిల్పూర్ బీఆర్ఎస్ మండల పార్టీ ఇన్‌చార్జి మాలోత్ రమేష్ నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు చిల్పూర్ మండల ఎంపీడీఓను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో గుడిసెలు, పెంకుటిళ్లలో నివసిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం విడుదలైన లబ్ధిదారుల జాబితాలో అవకతవకలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులను గుర్తించి ఇళు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన పేదలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి, కొండాపూర్, కృష్ణాజిగూడెం గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం జలసిరితో సుభిక్షం కావాలన్నాదే ప్రభుత్వ ధ్యేయం - ఎంపీడీవో అనంతారావు

**ఇందల్వాయి అక్టోబర్ 22**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి రైతు వేదికలో రాష్ట్ర ఆదేశాలనుసారం జలసిరి అవగాహన సదస్సును మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు అధ్యక్షతనలో గ్రామ సర్పంచులు,వివో సమైక్య సంఘ సభ్యులు, పంచాయతీ పంచాయతీ కార్యదర్శులతో జలసిరి అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం - వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు పల్లెల్లో ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ మ్యాజిక్ సోఫికెట్లు,బోర్ వెల్స్ సోఫిట్ లు, ఫారం పాండ్, ఊట కుంటలను, మాలలో 100% పనులు జరిగేలా చూడాలని అవగాహన సదస్సును ఉద్దేశించి సూచించార టీవీ ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకొని భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. ఇంకుడు గుంతఇంటి నుండి వచ్చే మురుగు నీటిని భూమిలో ఇంకించే విధంగా నిర్మాణం చేపట్టాలన్నారుభూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారుపంట కుంటలు ఫారం ఫండ్లు వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. భూగర్భ జలాల మట్టం పెరగడానికి ఎంతగానో సహాయపడుతుందని సూచించారువర్షాభావ సమయాలలో పంటలకు కీలక నీటి సదుపాయముకల్పించుటకు ఉపయోగపడుతుందన్నారు. ఊటకుంట(పార్కులేషన్) ట్యాంక్‌వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపుకు దోహదపడుతుందన్నారు. బోరుబావులు,బావులు మరియు చేతి పంపుల్లో నీటి మట్టాన్ని పెంచుతుందని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యత కాలము మెరుగు పరచుకునేలా చూసుకోవాలన్నారు. బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టడం వల్లభూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. వర్షపు నీరు వృథా కాకుండా నేరుగా భూమిలోకి చేరి బోరులో నీటి మట్టం పెరగడానికి దుహదపడుతుందన్నారు. వేసవిలో బోర్లు ఎండిపోకుండా వివరించే అవకాశాలు ఉంటాయన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) వి బి జి రామ్ జి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పంట పొలాలలో



వారం పనులు నిర్మించాలనుకున్నవారు పట్టా పాస్బుక్,ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్,జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు,ఎంపీఓ శ్రీనివాస్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బాదావత్ సుదర్శన్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివో సిబ్బంది,ఏపీవో పోశెట్టి, ఐకెపి ఏపీవో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,ఎలక్ట్రిసిటీ ఏఈ, మిషన్ భగీరథ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

శుక్రవారం
అక్టోబర్ 23, 2026

# డిసెంబరులో హనుమకొండలో జాతీయ స్థాయి క్రీడా సంబరం

**ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు జేఎన్ఎస్ స్టేడియం వేదిక**

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**మన దునియా,హనుమకొండ: అక్టోబర్ 22**

హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) మరో ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదిక కానుంది. డిసెంబరులో నిర్వహించనున్న ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి గురువారం జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించి, పోటీల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేడియంలోని క్రీడా ప్రాంగణం, క్రీడాకారులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జాతీయ స్థాయి పోటీలకు హనుమకొండ ఆతిథ్యమివ్వనున్న నేపథ్యంలో ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

**క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించాలి**

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి, పారిశుధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కొత్త ప్రశాంత్‌కు సూచించారు. పోటీల సమయంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి**

స్టేడియంలో కొత్తగా నిర్మిస్తున్న మరుగుదొడ్లతోపాటు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, క్రీడా పోటీలు ప్రారంభమయ్యేలోపు అన్ని ఏర్పాట్లను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జాతీయ స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.





# సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి**

**కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**మన దునియా,హనుమకొండ:అక్టోబర్ 22**



రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఎన్నికల కార్యాచరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ అధ్యక్షుడు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఫారమ్-18 ద్వారా ఓటరుగా నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యావంతులు, నిరుద్యోగులు, పట్టభద్రులను నేరుగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన, విద్యావంతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని పేర్కొన్నారు. ప్రతి ఓటు కీలకమని, ఓటరు నమోదు నుంచి ఎన్నికల ప్రచారం వరకు పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డివిజన్, మండల స్థాయిలో ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేస్తామని తెలిపారు. పార్టీ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ తొగరు జగన్ మోహన్ రెడ్డి, కో కన్వీనర్ బోద దినేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అజీజ్ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భట్టి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్లు పుప్పాల ప్రభాకర్, తోట వెంకటేశ్వర్లు, విజయశ్రీ రజాలీ, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, వేముల శ్రీనివాస్, నెక్కొండ కిషన్, డీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పూల పండుగ బతుకమ్మ

**- తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం - 15వ వార్డ్ మెంబర్ దేవల గణేష్**

**మోర్తాడ్ అక్టోబర్ 22 మన దునియా:**



నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం మేజర్ గ్రామపంచాయతీ బతుకమ్మ మహోత్సవం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లు, ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సా హాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలం గాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి ప్రకృతిని పూజించే అపురూప సంప్రదాయంతీరొక్క పూలతోబతుకమ్మల అందమైన పేర్పు జానపద గీతాలు, ఆటపాటలతో మహిళలసందడి తరతరాలకుతెలంగాణ సంస్కృతినిఅందించే వేడుకచెబుతోంది. పల్లె నుంచి పట్టణం వరకు ఎక్కడ చూసినా రంగురంగుల పూలతో పే ర్చిన బతుకమ్మలు, వాటి చుట్టూ వలయం గా చేరిన మహిళలు, లయబద్ధంగా విని పించే జానపద గీతాలు పండుగ వాతావర ణాన్ని నింపుతాయి. ఆశ్వయుజ మాసం లో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బ తుకమ్మ వేడుకలు మహిళల భక్తిశ్రద్ధలకు, సామూహిక ఐక్యతకు, ప్రకృతిపై వారికు న్న ప్రేమకు నిదర్శనంగా నిలుస్తాయి. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రా రంభమయ్యే ఈ వేడుకలు చివరి రోజు స ద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ప్రతి రో జుకు ప్రత్యేకమైన ఆచారాలు, పూజా విధా నాలు, నైవేద్యాలు ఉంటాయి. పూలతో పే ర్చే బతుకమ్మలో కేవలం అందం మాత్రమే కాకుండా ప్రకృతి ప్రసాదించిన సంపదపై కృతజ్ఞత, కుటుంబాల సంక్షేమం పట్ల ఆ కాంక్ష, మహిళల మధ్య అనుబంధం ఒకరికి ఒకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవల పూజ జిన్నా రాజశ్రీ దేవల లత ఈర్గాల లక్ష్మి పద్మ జిన్న గంగనర్సు సురేఖ సుస్మిత సుజాత సుప్రజ ప్రిన్సి సైని సంజన శ్రీ నిత్య శ్రీవిద్య సంస్కృతి ఇషిక శ్రీ చైత్య ఇషిక తదితరులు పాల్గొన్నారు

# QVSE యాప్‌తో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి!

**పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్ల వల**

**అధిక లాభాల ఆశ చూపుతూ ప్రజలకు ఎర**

**తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదు**

**ప్రజలు మోసపోవద్దు: వరంగల్ సీపీ ఎన్. శ్వేత**



**మన దునియా,వరంగల్, అక్టోబర్ 22:**

ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, అధిక లాభాల ఆశతో కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ హెచ్చరించారు. ఐఓఔజు (ఒఖఝత్‌బవ ఎవర్ క్‌శీఎ జుఇఎష్టుఅస్త్రవ) యాప్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరికలు జారీ చేశాయని తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 56 కేసులు నమోదైనట్లు వెల్లడించారు.

**పెట్టుబడి పేరుతో సైబర్ నేరగాళ్ల ఉచ్చు!**

సైబర్ నేరగాళ్లు ముందుగా ప్రజలను ఆకర్షించి ఐఓఔజు యాప్‌కు సంబంధించిన ుూూఖ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయించి మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయిస్తున్నారని సీపీ వివరించారు. అనంతరం భారతీయ రూపాయలను దీఱఅఖఅష్ట ఎక్స్ఛేంజ్ ద్వారా క్రిప్టోకరెన్సీగా మార్చి పెట్టుబడులు పెట్టాలని సూచిస్తున్నారని తెలిపారు. కనీసం 500 ఖూఱు (సుమారు రూ. 54 వేలు) పెట్టుబడి పెడితే ఒక శాతం లాభం వస్తుందని నమ్మబలుకుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతరులను యాప్‌లో చేర్పిస్తే మొదటి స్థాయి రిఫరల్‌కు 50 ఖూఱు, రెండో స్థాయి రిఫరల్‌కు 25 ఖూఱు చొప్పున ప్రోత్సాహకాలు ఇస్తామని ఆశ చూపుతున్నారని వివరించారు. ఈ విధంగా అధిక లాభాల పేరుతో ప్రజలను తమ ఉచ్చులోకి లాగుతున్నారని హెచ్చరించారు.

**అత్యాశకు పోతే కష్టార్జితం గల్లంతే!**

తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రచారం చేసే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాలను నమ్మవద్దని సీపీ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే ుూూఖ ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని, ధ్రువీకరించని ట్రేడింగ్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని స్పష్టం చేశారు. క్రిప్టోకరెన్సీ రూపంలో డబ్బులు బదిలీ చేయాలని కోరినా, ఇతరులను చేర్పిస్తే అదనపు ఆదాయం వస్తుందని చెప్పినా అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

**మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేయండి**

సైబర్ మోసాలకు గురైన బాధితులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేయాలని లేదా షషష.ఛిyవతీషతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు అత్యాశకు లోనుకాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తమ కష్టార్జితాన్ని కాపాడుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత కోరారు.

# నిమ్స్‌లో లక్ష్మీ భాస్కర్ గ్యాంగ్

**ఒకే కుటుంబంలో ఏడుగురికి ప్రభుత్వోద్యోగాలు**
**ఓ అటెండర్, ఆయన భార్య, కొడుకు, కోడలు, కూతురు, అల్లుడు, మనవడికి ఉద్యోగాలు పర్మినెంట్**
**దర్యాప్తులో తాజాగా వెల్లడైన బాగోతం**



మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 22

: ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం దొరకటమే గగనం. అందులోనూ ఒకే కుటుంబంలోని ఇద్దరికి లభించటం అంటే ఇంకా అరుదు. కానీ, ఒక కుటుంబంలో ఇద్దరికి కాదు.. ముగ్గురికి కాదు.. ఏకంగా, ఏడుగురికి పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. ఈ వింత నిమ్స్‌లో జరిగింది. అక్రమాస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసిన నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ లీలల్లో ఇదొకటని తెలుస్తోంది. నిమ్స్‌లో పనిచేసే ఓ అటెండర్‌తోపాటు అతని భార్య, కొడుకు, కోడలు, కూతురు, అల్లుడు, మనవడికి లక్ష్మీభాస్కర్ ద్వారా ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యాయని వెల్లడైంది. ఒకే కుటుంబంలో ఏడుగురికి ఉద్యోగాలు ఇచ్చిన 'ఘనత' లక్ష్మీభాస్కర్, ఆయన గ్యాంగ్‌దని దర్యాప్తు అ?ధికారులు అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. అక్రమాస్తుల కేసులో లక్ష్మీభాస్కర్ అరెస్టు, ఆయన బినామీల గుట్టు రట్టు నేపథ్యంలో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంట్లో భాగంగా గత ప్రభుత్వ హయాంలో నిమ్స్‌లో 2014 నుంచి 2023 వరకు జరిగిన అక్రమాలపై, కొనుగోళు తదితర విభాగాల్లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై.. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ ప్రారంభించారు. ఒకవైపు ఏసీబీ కేసులు, మరోవైపు విజిలెన్స్ విచారణతో నిమ్స్‌లో అక్రమార్కులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ప్రధానంగా మూడు విభాగాలకు సంబంధించిన కొన్ని కీలక కొనుగోళ్లపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. లక్ష్మీభాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ఉద్యోగుల నియామకాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, లక్షలు రూపాయల చొప్పున తీసుకుని పోస్టింగ్‌లు ఇచ్చారన్న ఆరోపణలపై దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. కాగా, లక్ష్మీ భాస్కర్‌ను ఈనెల 13నుంచి 15వ తేదీ వరకు ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించినప్పటికీఆయన సహాయ నిరాకరణ చేయడంతో, తమదైన శైలిలో బినామీల గుట్టును కొంతవరకు ఏసీబీ అధికారులు లాగారని సమాచారం. నిమ్స్ మాజీ ఉన్నతాధికారి, మాజీ సలహాదారుతో లక్ష్మీభాస్కర్‌కు ఉన్న ఆర్థిక బంధం అంశాన్ని నిర్ధారించుకోవడానికి మరోసారి ఆయనను కస్టడీలోకి తీసుకోవాలని ఏసీబీ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ త్వరలో ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# ఏసీబీ వలలో ఇద్దరు ప్రాజెక్టు అధికారులు

**బిల్లుల మంజూరుకు 10 నుంచి 25 శాతం కమీషన్ డిమాండ్!**

**బ్యాంకు, యూపీఐ ఖాతాల ద్వారా రూ.39.17 లక్షల బదిలీ**

**ప్రాజెక్టు అధికారి, సాంకేతిక అధికారిని అరెస్టు చేసిన ఏసీబీ**

మన దునియా,భూపాలపల్లి:అక్టోబర్ 22

భూపాలపల్లి : ప్రభుత్వ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లుల మంజూరుకు భారీగా లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై ఇద్దరు అధికారులు ఏసీబీకి చిక్కారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భాగీరథిపేట ప్రాజెక్టులోని పీఎంకేఎస్‌వై 2.0 విభాగంలో పనిచేస్తున్న ప్రాజెక్టు అధికారి సతీశ్‌రెడ్డి, సాంకేతిక అధికారి రాజును గురువారం వరంగల్ రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు.పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయడంతో పాటు తదుపరి పనులు కేటాయించేందుకు గుత్తేదారు నుంచి బిల్లు మొత్తంలో 10 నుంచి 25 శాతం వరకు కమీషన్ డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే బిల్లులు నిలిపివేస్తామని బెదిరించినట్లు బాధిత గుత్తేదారు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు పలు కీలక ఆధారాలను పరిశీలించారు. వివిధ బ్యాంకు ఖాతాలు, యూపీఐ లావాదేవీల ద్వారా మొత్తం రూ.39.17 లక్షలు బదిలీ అయినట్లు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్లు, వాట్సాప్ సంభాషణలను ఫిర్యాదుదారు సాక్ష్యాలుగా సమర్పించారు. సేకరించిన ఆధారాల ఆధారంగా ఇద్దరు అధికారులను అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ పనుల బిల్లుల చెల్లింపుల కోసం భారీ మొత్తంలో కమీషన్లు డిమాండ్ చేశారన్న ఆరోపణలు వెలుగులోకి రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



# నాణ్యతతో బస్‌స్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**ప్రయాణికులకు మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించాలి**

**పనుల వేగంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**

మన దునియా,ములుగు, అక్టోబర్ 22

ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ బస్‌స్టాండ్ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి బస్‌స్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఫ్లోరింగ్‌తో పాటు ఇతర నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంలో బస్‌స్టాండ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులతో బస్‌స్టాండ్‌ను తీర్చిదిద్దాలని సూచించారు.నిర్మాణ పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ పనుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు, విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, బస్‌స్టాండ్‌ను వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సీతక్క ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వడ్ల ధరలు తగ్గించారని రైతన్న ఆగ్రహం.. రాస్తారాకో

**వడ్ల ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు**

మన దునియా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల పడే ప్రిసెస్ । వడ్ల ధరలు తగ్గించి కొనుగోలు పడే ప్రొకర్మెంట్ చేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ గూడెం ప్రధాన కూడలిలో రైతులు ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

**రాజన్న సిరిసిల్ల పడే ప్రిసెస్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలేవి..?**

ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తమ ధాన్యాన్ని విక్రయించేందుకు రైస్ మిల్లుల బాట పడుతున్నామన్నారు. ఇదే అదునుగా తీసుకుంటున్న కొందరు మిల్లర్లు వడ్ల ధరలను తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడం వల్లే రైతులు ప్రైవేటు మిల్లర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మిల్లర్ల ధరల దోపిడీని అరికట్టి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ఒంటి కాలి పై నిల్చోని నిరసన

**- ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల 10వ రోజుకు చేరిన దీక్ష - సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**

**-ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ ఖన్నా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్**

మన దునియా,వరంగల్ జిల్లా,అక్టోబర్ 22




వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్ లో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నిరవధిక సమ్మె గురువారం 10 వ రోజుకు చేరుకుంది. వెంటనే రెగ్యులరైజ్ చేయాలనీ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఉద్యోగులను ఉన్నఫళంగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులంతా ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న 78 క్యాడర్ల ఎంప్లాయిస్ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని 20 సంవత్సరాల నుంచి ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు సేవలో ప్రథమ స్థానం నిలుస్తున్నారు ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్.ఎం.ఏ) మాజీ అధ్యక్షులు డాక్టర్ పులి సురేష్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 17,000 మంది వచ్చేస్తున్నారు వీరందరికి 100 % గ్రాస్ శాలరీ, వార్షిక ఇంక్రిమెంట్లు, రాయల్టీ బోనసులు, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని,హెల్త్ కార్డ్స్ , హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు ను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో రిలే నిరాహార దీక్ష చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ రావు, తెలంగాణ ఆర్.బి.ఎస్ కే. ప్రెసిడెంట్ డాక్టర్ జి రవీందర్,డైక్ మేనేజర్ మేర్గు అనిల్ కుమార్ , డాక్టర్ కిరణ్, డాక్టర్ హరికృష్ణ ,డాక్టర్ సదానందం, అకౌంటెంట్స్ శ్రీనివాస్ బాబు, శ్వేత, ప్రేమలత, నర్సింగ్ ఆఫీసర్స్ కళ్యాణి, మంజుల, సుమలత, ఫార్మసీ ఆఫీసర్ జోష్ణ, నూకల అంజి యాదవ్, సంతోష్ ,తీగల సతీష్ కుమార్, శివకుమార్ టీ.బి.డిపార్ట్మెంట్ రంజిత్ , రాకేష్, ఏ.ఎన్.ఎం.లు శ్రీలత, ఫెనీన, ప్రభావతి, ఉమా, నర్మద ,ఎం.ఎన్.ఓ. బండి రాజేష్, దాడి మాధవరావు, అజ్మీర్ విజయ నాయక్, కలవల్ల కుమార్ మరియు సపోర్టింగ్ స్టాఫ్ జాన్సన్, రమేష్, సాగర్ తోటి ఉద్యోగులు పాల్గొన్నారు...

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# సమన్వయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

### ప్రతి 15 రోజులకు పనుల పురోగతిపై సమీక్ష: కలెక్టర్ హేమంత్ సహదేవరావు





**మన దునియా,ములుగు: అక్టోబర్ 22**

ములుగు : జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులకు సూచించారు. ముఖ్యంగా పర్యాటక అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వివిధ శాఖల ఉన్నతాధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్లు, భవనాలు, నీటిపారుదల, పర్యాటక, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎన్పీడీసీఎల్ తదితర శాఖల పరిధిలో చేపట్టిన పనుల స్థితిగతులు, పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. నిర్మాణ పనులకు అనుకూలంగా ఉన్న రాబోయే ఆరు నెలలను సద్వినియోగం చేసుకోవాలని, పెండింగ్ అంచనాలను సిద్ధం చేసి టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.యంగ్ ఇండియా పాఠశాల, వైద్య కళాశాల నిర్మాణాలు, ఇతర మరమ్మతు పనుల పురోగతిని సమీక్షించారు. పుష్కరాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయడంతోపాటు, జంపన్నవాగు అభివృద్ధికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రామప్ప ఐలాండ్, పర్యావరణ ఉద్యానవనం, ప్లాజా, పరిపాలనా భవనాలు, ఎకో టూరిజం విలేజ్, బటర్‌ఫ్లై గార్డెన్, ప్రసాద్ పథకం కింద చేపట్టిన పర్యాటక సమాచార కేంద్రం పనుల పురోగతిని సమీక్షించారు. పర్యాటక ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**

సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క ఫోన్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ పనులను గుర్తించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో చేపట్టే నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.మేడారం జాతరను దృష్టిలో ఉంచుకొని రోడ్లు, భవనాల శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మేడారంలో నూతన అతిథిగృహ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని, మల్లూరు ఆలయం వద్ద అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. పుష్కరాలకు సంబంధించిన పనుల అంచనాలను సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య కళాశాల, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ భవన నిర్మాణం, గిరిజన ప్రాంతాల్లో రహదారి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంచనాల తయారీ, టెండర్ల ఖరారు, పనుల ప్రారంభంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక అధికారులు పనులను క్రమం తప్పకుండా పరిశీలించి పురోగతి వివరాలను అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా అధికారులు అప్పలనాయుడు, ధర్మానాయక్, భిక్షపతి, శ్యాంసింగ్, సునీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ‘బెల్టు’ జోరు

పల్లెల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది. మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి.

మత్తులో జోగుతున్న పల్లెలు

కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలు

పెడదారి పడుతున్న యువత

పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ఎక్సైజ్ అధికారులు

.. గ్రామంలో పుట్టగొడుగుల్లా వెలిసిన బెల్టుషాపులు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

: పల్లెల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది. మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అనేక మంది బెల్టుషాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి.

**పట్టించుకోని అధికారులు**

బెల్టు షాపుల ద్వారా ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరుతోంది. మరింత ఆదాయాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బెల్టుషాపులను అంతర్గతంగా ప్రోత్సహిస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో మహిళల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అటు ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ.. ఇటు పోలీసులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారులు కనుసన్నల్లోనే..**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జిల్లాలో మద్యం అమ్మకాలు కోట్ల రూపాయల్లో జరుగుతున్నాయి. జిల్లాలో వైన్స్ షాపులు, బార్‌లు నడుస్తున్నాయి. ఈ మద్యం దుకాణాలు, బార్‌లలో ప్రతీనెల కోట్ల రూపాయల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్స్ యజమానులు, ఎక్సైజ్ అధికారుల అండదండలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఊరూరా బెల్టుషాపులు నడుస్తున్నాయి. మద్యం అమ్మకాలు పెంచాలని ప్రభుత్వం ఎక్సైజ్ అధికారుల నుంచి ఒత్తిడి వస్తుండటంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి ఎక్కువ ధరలకు ఊరూరా బెల్ట్‌షాపులు పెట్టి అనధికారికంగా మద్యం అమ్ముతున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రతీ కిరాణా కొట్టులో...**

గ్రామాల్లో పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్జులు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. మద్యం తాగి చాలామంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.

**గ్రామాల్లోనూ వేలం**

గ్రామాల్లో బెల్టుషాపు ఏర్పాటు చేసేందుకు వేలం వేస్తున్నారు. సిరికొండ ధర్పల్లి ఇందల్వాయి, జక్రాన్ పల్లి బాల్కొండ బోధన్ నవీపేట్ దాబాలు విచ్చలవిడిగా రోడ్డు పక్కన వెళ్లాయి.గ్రామ పెద్దలంతా కలిసి గ్రామాభివృద్ధికి కొంత సొమ్ము ఇవ్వాలని తీర్మానాలు చేస్తున్నారు. ఈ సొమ్మును గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు వాడుతున్నారు. కొన్నిచోట్ల బెల్ట్ షాపు వలం రూ.6 నుంచి రూ.10 లక్షల వరకు పలుకుతుంది. రెండేళ్ల పాటు మద్యం విక్రయించుకునేందుకు గ్రామ పెద్దలు అనధికారికంగా నిర్ణయిస్తున్నారు.

**మా ఊళ్లో బెల్టుషాపులు తీసేయాలి: మహిళలు**

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పచ్చళ్ళ నడకుడా గ్రామం విచ్చల విడిగా బెల్టుషాపులు వెలిశాయి. నిజామాబాద్ రూరల్. ఇచ్చట అన్ని రకాల మందు లభించును.

**కిరాణా షాపుల్లో మద్యం లభించును.**

ఇటు అధికారులు కానీ.. అటు ప్రజాప్రతినిధులు కానీ.. పట్టించుకున్న పాపాన పోవడం లేదు. పచ్చని సంసారాలు పాడవుతున్నాయి. వేకువ జామునే బెల్టుషాపులు తెరిచి ఉంటున్నాయి. ఈ గ్రామంలో ప్రతి కిరాణా షాపు బెల్టుషాపుగా మారింది. యువకులు తాడుగుకు బానిస అవుతున్నారు. ఉదయం లేవగానే చాయ్ తాగుతారో లేదో తెలియదు కానీ.. మద్యం మాత్రం తాగకుండా ఉండలేక పోతున్నారని, పనిచేసిన డబ్బులు మొత్తం తాగుడుకు ఖర్చు పెడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్లుషాపులు తొలగించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు.

**మద్యానికి బానిసై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. . . యువకులు తాగుడికి బానిసయ్యాడు. తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని కట్టుకున్న ఇలా నిత్యం ఎక్కడో ఓ చోట మద్యం మత్తులో నేరాలు, ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి.**

**ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మద్యం అమ్మకాలు జరపాలి**

ప్రభుత్వం నిబంధనల మేరకు మద్యం అమ్మకాలు జరపాలి. నిబంధనలకు అతిక్రమిస్తే.. చర్యలు తప్పవు. గ్రామాల్లో బెల్టుషాపులు ఏర్పాటు చేస్తే సంబంధిత అధికారికి సమచారం ఇవ్వండి. వారి పేర్లను గోప్యంగా ఉంచుతాము. బెల్టుషాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాము.

# అమ్మవారి లడ్డూకు రూ.25,555.. మణిహారానికి రూ.24,100!

### - భక్తిశ్రద్ధల నడుమ దుర్గాభవాని అమ్మవారి ప్రసాదాల వేలం

### - పది అవతారాల్లో అమ్మవారి దర్శనం.. చీరల వేలంలో భక్తుల పోటాపోటీ

### - త్రినేత్రి భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా మన దునియా/ ఎల్లారెడ్డి:**

అమ్మవారిపై అపారమైన భక్తి.. పవిత్ర ప్రసాదాన్ని సొంతం చేసుకోవాలనే ఆకాంక్ష.. వేలంలో పోటీపడి మరీ దక్కించుకున్న భక్తులు! ఎల్లారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి 4వ వార్డులోని త్రినేత్రి భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అమ్మవారి పవిత్ర ప్రసాదాలు, చీరలు, మణిహారం వేలం భక్తుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. అమ్మవారి లడ్డూ రూ.25,555 పలకగా.. మణిహారం రూ.24,100కు వేలంలో దక్కించుకున్నారు.

**లడ్డూకు భారీ ధర**

త్రినేత్రి భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పది రోజులపాటు పది రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారికి సమర్పించిన పవిత్ర చీరలు, ప్రసాదాలను బుధవారం ఉదయం వేలం వేశారు. తొలుత కలశం చీరను దుంపల లక్ష్మయ్య రూ.16,200కు దక్కించుకున్నారు. అనంతరం అమ్మవారి పవిత్ర లడ్డూ వేలంలో రూ.25,555 ధర పలకగా దుంపల ముత్యమయ్య సొంతం చేసుకున్నారు. చివరగా నిర్వహించిన మణిహారం వేలంలో నాగం సురేందర్ రూ.24,100కు దక్కించుకున్నారు.

**పది అవతారాలు.. పది ప్రత్యేకతలు**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా రోజుల్లో పూజలందుకున్న అమ్మవారి చీరలను భక్తులు వేలంలో ఉత్సాహంగా దక్కించుకున్నారు. మొదటి రోజు -- బాల త్రిపురసుందరి దేవి అవతారం: నాగం జనార్దన్ రూ.10,000కు చీరను దక్కించుకున్నారు. రెండవ రోజు -- గాయత్రి దేవి అవతారం: దుంపల స్వరూప రాములు రూ.6,500కు సొంతం చేసుకున్నారు. మూడవ రోజు -- అన్నపూర్ణ దేవి అవతారం: దుంపల మల్లవ్వ o/శీ శంకరయ్య రూ.7,011కు దక్కించుకున్నారు. నాలుగవ రోజు -- మహాచండీ దేవి అవతారం: నాగం శ్రీనాథ్ రూ.10,500కు సొంతం చేసుకున్నారు. ఐదవ రోజు -- లలితా త్రిపురసుందరి దేవి అవతారం: దుంపల చిన్న రాములు రూ.9,011కు దక్కించుకున్నారు. ఆరవ రోజు -- సరస్వతి దేవి అవతారం: నీల సిద్ధిరాములు రూ.8,500కు సొంతం చేసుకున్నారు. ఏడవ రోజు -- మహాలక్ష్మి దేవి అవతారం: నాగం దేవేందర్ రూ.10,000కు దక్కించుకున్నారు. ఎనిమిదవ రోజు -- దుర్గాదేవి అవతారం: దుంపల స్వరూప రాములు రూ.16,500కు సొంతం చేసుకున్నారు.తొమ్మిదవ రోజు -- మహిషాసురమర్దిని దేవి అవతారం: దుంపల పెద్ద రాములు రూ.23,000కు దక్కించుకున్నారు. పదవ రోజు -- రాజరాజేశ్వరి దేవి అవతారం: దుంపల నాగభూషణం రూ.15,000కు సొంతం చేసుకున్నారు.

**భక్తి.. సంప్రదాయాలకు ప్రతీకగా వేలం**





శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన పవిత్ర వస్తువులను వేలంలో దక్కించుకోవడాన్ని భక్తులు అదృష్టంగా, అమ్మవారి ఆశీస్సులకు ప్రతీకగా భావిస్తారు. ఈ నేపథ్యంలో దేవునిపల్లిలో నిర్వహించిన వేలం కార్యక్రమం భక్తుల సందడితో సాగింది. అమ్మవారి పది అవతారాలకు సంబంధించిన చీరలతోపాటు లడ్డూ, కలశం చీర, మణిహారం వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ సర్వే ప్రారంభం

**నిజామాబాద్ మన దునియా ప్రతినిధి :**

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ కార్యక్రమం (రాజణజ)ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఈరోజు స్థానిక యుపిహెచ్ స్సి అర్సపల్లి లో అవగాహన కలిగించి స్థానిక రైల్వే స్టేషన్ నందు కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఫస్ట్ ఎవరికైనా సోకే అవకాశం ఉందని ప్రతివారు తమదేహాన్ని తమంతట తామే పరీక్షించుకుని కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా సోకుతుందన్నారు.ముఖ్యంగా 1)శరీరంపై పాలిపోయిన తెలుపు రాగి లేదా ఎరుపు రంగులో పూర్తిగా స్పర్శ కోల్పోయిన నొప్పిలేని మచ్చలు ఉన్నట్లయితే,2) నరములలో నొప్పి, నరములు లావు కావడం వంటి లక్షణాలున్న 3) పాదాలు చేతులు స్పర్శ కోల్పోవడం, శరీరంపై నిగారింపు, చిన్న చిన్న కంతులు రావడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి కుష్టు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుంది తొలి దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చును. కుష్టు వ్యాధికి బహుళ ఔషధ చికిత్స ఉచితంగా ప్రతి ఆరోగ్య కేంద్రంలో అన్నివేళలా లభిస్తుంది, కుష్టు వ్యాధి చికిత్స పొంది నయం కాబడిన రోగులకు పునరావాసం కల్పించడం ద్వారా సమాజంలో వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించవచ్చును. ఈ సందర్భంగా ఈరోజు నుండి ఎల్సిడిసి కార్యక్రమాన్ని వచ్చే నెల నాలుగో తారీఖు వరకు ఇంటింటికి సర్వే చేయడం జరుగుతుందని అన్నారూ, జిల్లాలో ప్రస్తుతం సుమారు 21 లక్షల 43 వేల జనాభా ఉన్నారని, వీరందరూ అంచనా వేయబడిన నాలుగు లక్షల 73 వేల 398 గృహాలలో నివసిస్తున్నారన్నారు. వీరందరినీ 1129 ఆశా టీం ల ద్వారా ఇంటింటికి సందర్శించి కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే ని చేస్తారన్నారు. వీరిని పర్యవేక్షించడానికి 235 సూపర్వైజర్ సిబ్బంది ఉన్నారన్నారు, జిల్లావ్యాప్తంగా 37 పిహెచ్సి ,యుపిఎస్సి లలో మరియు 275 ఉప కేంద్రాలలో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు 14 రోజుల సర్వే కార్యక్రమం ముగిసిన వెంటనే నూతనంగా నిర్ధారించబడిన కుష్టు వ్యాధిగ్రస్తుల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా వారికి చికిత్స అందించడం జరుగుతుంది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ ఉపవైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్, డిఎన్ఎమ్ఓ డాక్టర్ భార్గవి జోషి, స్థానిక అర్సపల్లి పట్టణా ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అజ్మతున్నీసా, డాక్టర్ చంద్రకళ, పీఎంఓ రూప, దే ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నాగరాజు, మహిళలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.







# ములుగు కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

"ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది".
అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు.

"ట్యాంక్‌బండ్‌పై, ప్రతి జిల్లా కేంద్రంలో పండుగ సాయన్న కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి".

"పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి"
అచ్చునూరి కిషన్ ముదిరాజ్ విజ్ఞప్తి.
మెపా జిల్లా అధ్యక్షుడు.

**మన దునియా ములుగు జిల్లా,**

**అక్టోబర్ 22**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన బంధువు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి డి. రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముదిరాజ్ సంఘం పెద్దలతో కలిసి పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది: ఆడిషన్ కలెక్టర్ సంపత్ రావు:**

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్ర, జీవన విధానం, సమాజానికి ఆయన చేసిన సేవలను వివరించారు. ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయడం, వారి సేవలను స్మరించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

**పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం: అచ్చునూరి కిషన్ ముదిరాజ్:**

అనంతరం మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జయంతి వేడుకల కోసం అవిరామంగా కృషి చేసిన ముదిరాజ్ సంఘం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ట్యాంక్‌బండ్‌పై, ప్రతి జిల్లా కేంద్రంలో**





**కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి:**

పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రకు సముచిత గుర్తింపు కల్పించేందుకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ముదిరాజ్ లను బిసి--డి నుంచి బిసి--ఏ కు చేర్చాలని అచ్చునూరి కిషన్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి ప్రజలకు, ముఖ్యంగా భావితరాలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.

**పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్రను చేర్చాలి:**

పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ మహనీయుల చరిత్ర, వారి సేవలు, సామాజిక కృషిని విద్యార్థులకు పరిచయం చేయాలని కోరారు. తద్వారా భవిష్యత్తు తరాలకు మహనీయుల గొప్పతనం తెలిసి, వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ముదిరాజ్ సంఘం పెద్దలు తాడ్వాయి పిఏసిఎస్ చైర్మన్ బొల్లు దేవేందర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, లక్నవరం సరస్సు మాజీ చైర్మన్ పులిగుజ్జ వెంకన్న ముదిరాజ్, ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శానవేని అశోక్ ముదిరాజ్, సర్పంచ్, రిటైర్డ్ ఆర్మీ వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, మెపా జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, జిల్లా ఫిషర్ మేన్ చైర్మన్ కంబాల రవి ముదిరాజ్, మారబోయిన రవీందర్ ముదిరాజ్, ల్యాగల రాజు ముదిరాజ్, శానవేని సురేష్ ముదిరాజ్, మేకల రమేష్ ముదిరాజ్, తవిటి దిలీప్ ముదిరాజ్, కంకణాల గణేష్ ముదిరాజ్, దండు అశోక్ ముదిరాజ్, పెద్ది నరసింహ ముదిరాజ్, సంఘం నాయకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## - తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్

కాంట్రాక్టర్లకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

గత నాలుగు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు.

పూర్తి చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరం.

బ్యాంకు రుణాలు, వడ్డీలు, జీఎస్టీ, ఇతర పన్నులు, మెటీరియల్ సరఫరాదారుల బకాయిలు, కార్మికుల జీతాలు చెల్లించలేక కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చిన్న, మధ్య తరహా కాంట్రాక్టర్ల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

కాంట్రాక్టర్లను ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి ప్రభుత్వం కారణమైంది.

ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలి.

కాంట్రాక్టర్ల సమస్యలపై ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలి.

బిల్లుల విడుదలకు స్పష్టమైన కాలపట్టికను ప్రభుత్వం ప్రకటించాలి.

ఒక వారంలోగా కాంట్రాక్టర్లకు రావాల్సిన నిధులు విడుదల చేసి, పెండింగ్ బిల్లుల చెల్లింపులు ప్రారంభించాలి.

ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం (సెక్రటేరియట్), అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు, భారీ నిరసన కార్యక్రమాలు చేపడతాం.

కాంట్రాక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

లేని పక్షంలో ఆత్మహత్యలే మాకు శరణ్యమనే దుస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం గుర్తించాలి.

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి కాంట్రాక్టర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేసింది. అభివృద్ధి పనులు పూర్తి చేసినప్పటికీ సంవత్సరాల తరబడి చెల్లింపులు నిలిపివేయడం వల్ల నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభంలోకి



వెళ్లిందని పేర్కొంది.కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఒక వారంలోగా పెండింగ్ బిల్లుల చెల్లింపులు ప్రారంభించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించి సచివాలయం మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హెచ్చరించింది.

# పిప్రి గ్రామంలో పోలీసు కళా బృందం వారిచే అవగహన సదస్సు

## డగ్స్, గంజాయి రహిత సమాజం కావాలి

**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల అనుసారం. భీమ్గల్ సర్కిల్ పరిధిలోని మోర్తాడ్ కమ్మరపల్లి మండలాల్లో అవగాహన సదస్సు. సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి.డగ్స్, గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోలీస్ కళ బృందం ఏ అర్ ఎస్ ఐ ఎచ్. శ్రీనివాస్, ఎస్ కే పాషా, విక్రం, శేఖర్, బాల్ రాజ్, జాన్ సీత కోరారు. గురువారం భీంగల్ మండలం పిప్రి గ్రామంలో పోలీసు కళా బృందం వారిచే అవగహన సదస్సు నిర్వహించారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల యాదిలో కార్యక్రమాన్ని నిర్వహించి, నివాళులు అర్పించారు. నిజామాబాద్ జిల్లా పోలిస్ కళా బృందం ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం భీంగల్ మండల్ పిప్రి (జె) గ్రామంలో నిర్వహించి భారత దేశ చట్టాలకు లోబడి జీవించాలని అవగాహన కల్పించారు, డగ్స్, గంజాయి రహిత సమాజం కావాలని, యూత్ వాటికి దూరంగా ఉండాలని గ్రామంలో సోదర, శాంతి భావం కలిగి ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని తెలియచేశారు. కళ బృందం పాడిన పాటలు, నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగెల జనార్థన్, ఉప సర్పంచ్ పతాని జేమ్స్, వార్డు మెంబెర్స్, పల్లె శ్రీను, యోనా, విడిసి పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు ప్రోగ్రాం లో పాల్గోన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com